156	Tank	Minor Irrigation	Prathipadu	Dhara Tank	Podurupaka	153.49
157	Tank	Minor Irrigation	Prathipadu	Chinnapatha Tank	K.Kothapalli	183.74



జేఎన్‌టీయూకేలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపకులపతి కేవీఎస్‌జీ మురళీకృష్ణ

మానవ జీవితంలో ఆహారం అత్యంత అవసరం

● ఉపకులపతి కేవీఎస్‌జీ మురళీకృష్ణ ● జేఎన్‌టీయూకేలో ఆహార దినోత్సవం

జేఎన్టీయూకే, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): మానవ జీవితంలో ఆహారం అత్యంత అవసరమైందని జేఎన్టీయూకే ఇన్‌చార్జి ఉపకులపతి ప్రొఫెసర్ కేవీఎస్‌జీ మురళీకృష్ణ అన్నారు. జేఎన్‌టీయూకేలోని అలూమ్నీ ఆడిటోరియంలో స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, అసోషియేషన్ ఆఫ్ ఫుడ్ సైంటిస్ట్స్ టెక్నాలజిస్ట్స్ ఇండియా(ఏఎఫ్ఎస్టీఐ) కాకినాడ ఛాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో 'మెరుగైన జీవితం, మంచి భవిష్యత్ కోసం ఆహార హక్కు' నినాదంతో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్‌ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ మాలోతు రమేష్ అధ్యక్షత వహించగా వీసీ మురళీకృష్ణ ముఖ్యఅతిథిగాను, విశిష్ట అతిథిగా విశాఖపట్నంలోని సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ (సీఐఎఫ్‌టీ) ఎమిరిటస్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ముక్తేశ్వర్‌ప్రసాద్, గౌరవ అతిథులుగా రెక్టార్ కేవీ రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ వి.రవీంద్రనాథ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ ఆహారంతోనే జీవన మనుగడ సాగుతుందని, ఫుడ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉందన్నారు. స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని లేబొరేటరీలో ఆహార పదార్థాలను పరీక్షించేందుకు అత్యాధునిక టెస్టింగ్ సదుపాయాలున్నాయన్నారు. దీన్ని వినియోగించుకుంటే ప్రభుత్వపరంగా బాగుంటుందన్నారు. అనంతరం ముక్తేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి మనిషి తన జీవితంలో 35 టన్నుల ఆహారాన్ని తీసుకుంటారన్నారు. ప్రపంచంలో ఏటా అత్యధికంగా ఆహారాన్ని వృథా చేస్తున్నారని ప్రజలు ఆకలితో అలమటించకుండా చూడాల్సిన బాధ్యత ఫుడ్ ఇంజనీరింగ్ విద్యార్థులపై ఉందని తెలిపారు. రెక్టార్ కేవీ రమణ మాట్లాడుతూ ఆహారానికి ఎంత ప్రాధాన్యమిస్తామో నీటికి అంతే ప్రాధాన్యమివ్వాలన్నారు. ఈ సందర్భంగా పలు క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ డైరెక్టర్ ఎంహెచ్‌ఎం కృష్ణప్రసాద్, ఏఎఫ్ఎస్టీఐ కాకినాడ ఛాప్టర్ కార్యదర్శి ఎం.చంద్రిక, జేఎన్టీయూకే, అన్నా అనుబంధ, ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

జిమ్నాస్టిక్స్‌లో సత్తా చాటిన క్రీడాకారులు



కాకినాడఅర్బన్, అక్టోబరు21: గుంటూరులో ఈనెల 17 నుంచి 19 వరకు జరిగిన రాష్ట్ర జిమ్నాస్టిక్స్ చాంపియన్‌షిప్‌లో కాకినాడ క్రీడాప్రాధికార సంస్థలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు అండర్-10,11,12 విభాగాల్లో 46 పతకాలు సాధించారు. 17 బంగారు, 15 రజతం, 14 కాంస్య పతకాలు వీటిలో ఉన్నాయి. అండర్-12 విభాగంలో చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం క్రీడాకారులను శిక్షకుడు సురేష్‌ను డీఎస్‌ఏ సీఈవో బి.శ్రీనివాసకుమార్, జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి.విశ్వేశ్వరరావు ఉపాధ్యక్షుడు ఎం.చిన్న అభినందించారు. క్రీడాకారుల్లో కొందరు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని కోచ్ సురేష్ తెలిపారు.

158	Tank	Minor Irrigation	Prathipadu	Chellayamma Tank	K.Kothapalli	141.8
159	Tank	Minor Irrigation	Prathipadu	Pedda Tank	Sarabhavaram	408.39
160	Tank	Minor Irrigation	Prathipadu	Ramanjula Tank	Chinthaluru	158.87
161	Tank	Minor Irrigation	Prathipadu	Tammayya Tank	Dharmavaram	134.64
162	Tank	Minor Irrigation	Prathipadu	Pedda Tank	Chinthaluru	366.85
163	Tank	Minor Irrigation	Prathipadu	Kudumula Kotha Tank	C.S.Pudi	357.49
164	Tank	Minor Irrigation	Shankavaram	Venkannadora tank	Kathipudi	126.01
165	Tank	Minor Irrigation	Shankavaram	Reservior tank	Annavaram	167.27
166	Tank	Minor Irrigation	Shankavaram	Peddabapannadora tank	Kondampudi	1987.54
167	Tank	Minor Irrigation	Shankavaram	Balaraju tank	Konthangi	107.48
168	Tank	Minor Irrigation	Shankavaram	Kannamma Tank	Konthangi	108.21
169	Tank	Minor Irrigation	Rowthulapudi	Maddula tank	P.Chamavaram	140.03
170	Tank	Minor Irrigation	Rowthulapudi	Yerra tank	M.Chamavaram	116.93
171	Tank	Minor Irrigation	Rowthulapudi	Rajayya tank	Gidijam	122.64
172	Tank	Minor Irrigation	Rowthulapudi	Gurrappa tank	M.Chamavaram	189.95
173	Tank	Minor Irrigation	Rowthulapudi	Gollamaremma tank	Koduru	227.68
174	Tank	Minor Irrigation	Rowthulapudi	Konda kalva	Routhalapudi	159.55
175	Tank	Minor Irrigation	Rowthulapudi	Zerayati calava	Routhalapudi	237.54
176	Tank	Minor Irrigation	Rowthulapudi	Satram calava	Routhalapudi	227.43
177	Tank	Minor Irrigation	Rowthulapudi	Yeti Kalva	Routhalapudi	264.00
178	Tank	Minor Irrigation	Rowthulapudi	Pedda tank,	Mulagapudi	314.32
179	Tank	Minor Irrigation	Rowthulapudi	Venkayamma	Balaramapuram	156.38
180	Tank	Minor Irrigation	Rowthulapudi	Yerra tank,	A.Mallavaram	126.51
182	Tank	Minor Irrigation	Rowthulapudi	Uppu Tank	N.N Patnam	107.18
183	Tank	Minor Irrigation	Yeleswaram	Bondavani Tank	Marriveedu	126.32
184	Tank	Minor Irrigation	Yeleswaram	Malludora tank	East Laxmipuram	215.01
185	Tank	Minor Irrigation	Yeleswaram	Nallatammayya Tank	Yerravaram	553.48
186	Tank	Minor Irrigation	Yeleswaram	Perumallaraju Tank	Tirumali	120.44
187	Tank	Minor Irrigation	Yeleswaram	Kotha Tank	Peddanapalli	303.38
188	Tank	Minor Irrigation	Tuni	Muppana tank	Kommanapalli	195.96
189	Tank	Minor Irrigation	Tuni	Pedda tank	Atikivanipalem	230.43
190	Tank	Minor Irrigation	Tuni	Sitayya tank	LovaKotturu	206.97
191	Tank	Minor Irrigation	Tuni	Jaganadasagaram	N Suravaram	286.16
192	Tank	Minor Irrigation	Tuni	Billavalagedda system	Tetaguta Thimmapuam	484.23
193	Tank	Minor Irrigation	Tuni	Peristetti tank	Thimmapuram	202.60
194	Tank	Minor Irrigation	Tuni	Venkatasetti tank	T. venkatapuram	134.84
195	Tank	Minor Irrigation	Tuni	Pedda tank	Dondavaka	179.25
196	Tank	Minor Irrigation	Tuni	Koppana tank	Hamsavaram	138.35
197	Tank	Minor Irrigation	Tuni	Jogiraju tank	Valluru	160.69
198	Tank	Minor Irrigation	Tuni	Lakshmidevi tank	S. Annavaram	202.12
199	Tank	Minor Irrigation	Tuni	Srikrishnasagaram	N.SV naram	164.15
200	Tank	Minor Irrigation	Tuni	Kamineduvari Channal System	Boddavaram	1215.88
201	Tank	Minor Irrigation	Thondangi	Seetayya tank	A.V Nagaram	171.34
202	Tank	Minor Irrigation	Thondangi	Sanyasi tank	P.E Chinnayyapalem	159.04
203	Tank	Minor Irrigation	Thondangi	Peda kagitalamma tank	Bendapudi	392.51
204	Tank	Minor Irrigation	Thondangi	Raju tank	Ravikampadu	208.43
205	Tank	Minor Irrigation	Thondangi	Pedda tank	P.E Chinnayyapalem	344.56
206	Tank	Minor Irrigation	Thondangi	Mukundini Tank	Kommanapalli	195.96
207	Tank	Minor Irrigation	Kotananduru	Pedda tank	K.E.Ch.Palem	365.02
208	Tank	Minor Irrigation	Kotananduru	Mahadevunitank	P.Kottam	262.16
209	Tank	Minor Irrigation	Kotananduru	Simhadrisagaram tank	S.R.Peta	251.58
210	Tank	Minor Irrigation	Kotananduru	Yerra tank	B.H Kottam	140.72
211	Tank	Minor Irrigation	Kotananduru	Thammayya tank	Kakarapallli	177.95
212	Tank	Minor Irrigation	Kotananduru	Babula tank	P.Kottam	181.52
213	Tank	Minor Irrigation	Kotananduru	Nimmakotturu Channal system	Alipudi Kotananduru	1330.36
214	Tank	Minor Irrigation	Kotananduru	Maddikattu channel system,	K.A Mallavaram	487.58
215	Tank	Minor Irrigation	Kotananduru	Vedulagadda system	B.H Kota, Jaganadhapuram Indugu valli	631.97
216	Tank	Minor Irrigation	Kotananduru	Bondugedda system	Induguvalli Billananduru	391.93
217	Tank	Minor Irrigation	Gollaprolu	Gajarao rank	Laxmipuram	209.92
218	Tank	Minor Irrigation	Gollaprolu	Ravula tank	Chebrolu	169.02
219	Tank	Minor Irrigation	Gollaprolu	Kothalalankavari cheruvu	chenbrolu	515.88
220	Tank	Minor Irrigation	Gollaprolu	Yerra banda	Chebrolu	205.39
221	Tank	Minor Irrigation	Gollaprolu	Jagnaikulu tank	Durgada	151.99
222	Tank	Minor Irrigation	Gollaprolu	Kotha tank	durgada	118.54
223	Tank	Minor Irrigation	Gollaprolu	Venkatapathi raju tank	Durgada	207.26
224	Tank	Minor Irrigation	Gollaprolu	Singa raju tank	Durgada	138.44
225	Tank	Minor Irrigation	Gollaprolu	Atchiya tank	Chendurthy	405.52
226	Tank	Minor Irrigation	Gollaprolu	Ava tank	Chendurthy	591
227	Tank	Minor Irrigation	Gollaprolu	Pedda tank	Chendurthy	799
228	Tank	Minor Irrigation	Gollaprolu	Kodanda rama tank(pedda tank)	Tatiparthi	212.04
229	Tank	Minor Irrigation	Gollaprolu	Kotha tank	Tatiparthi	118.64
230	Tank	Minor Irrigation	Gollaprolu	Samparaperayya	Tatiparthi	200.12
231	Tank	Minor Irrigation	Gollaprolu	Raju tank	Kodavali	346.49
232	Tank	Minor Irrigation	Gollaprolu	Jagamma tank	Chinajagampeta	201.77
233	Tank	Minor Irrigation	Pithapuram	45 P.Donthamuru	P.Donthamuru	166.69
234	Tank	Minor Irrigation	Samalkota	V.P Raju Tank	Vetlapalem	171.55

Sd/- Shan Mohan Sagili I. A. S.,
District Election Officer & District Collector,
Kakinada District


చెక్కు అందజేస్తున్న దృశ్యం

ఆలయ అభివృద్ధికి రూ.4.50 లక్షల విరాళం

సర్పవరం జంక్షన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): సర్పవరంలోని శ్రీరాజ్యలక్ష్మి సమేత భావనారాయణస్వామి ఆలయ అభివృద్ధికి యామ్ గ్రీన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి ప్రదీప్‌కుమార్ రూ.4.50 లక్షల చెక్కును ఈవో (గ్రేడ్-1) మాచిరాజు లక్ష్మీనారాయణకు సోమవారం అందజేశారు. ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ అనిల్‌కుమార్‌కు ఈవో కృతజ్ఞతలు తెలిపారు. కంపెనీ ప్రతినిధులకు ఆలయ చరిత్ర, విశిష్టత వివరించారు.

హుండీల ఆదాయం లెక్కింపు

భావనారాయణస్వామి ఆలయంలోని హుండీలను దేవదాయ శాఖ తనిఖీదారు ఫణీంద్ర కుమార్ ఆధ్వర్యంలో సోమవారం తెరిచి లెక్కించారు. రూ.3,52,145 ఆదాయం లభించినట్టు ఈవో మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ నగదును స్వామివారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. ఆలయ మాజీ చైర్మన్ పుల్ల శ్రీను, గ్రామ పెద్దలు పుల్ల శ్రీరాములు, ముద్దన సూర్యప్రకాశరావు, పోలీసులు, రెవెన్యూ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

సర్పవరం జంక్షన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ అని, వైద్యచికిత్సలకు ముందు ప్రభుత్వం నుంచి ఎల్‌ఓసీ తీసుకుని ఉచితంగా వైద్యసేవలు పొందాలని టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి కోరారు. వలసపాకల్లో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ఆధ్వర్యంలో కరప, రమణయ్యపేటలకు చెందిన కొప్పిశెట్టి సూర్యప్రకాశ్‌కు రూ.3.80 లక్షలు, పాలిక వెంకటేష్‌కు రూ. 20 వేలు, కవతవరపు మంగతాయారుకు రూ.40 వేలు వెరసి రూ.4.40 లక్షల చెక్కులను అందించారు.

సామర్లకోట: మండలంలో రావువారి చంద్రంపాలెం గ్రామానికి చెందిన గారపాటి లక్ష్మి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ సాయంలో భాగంగా రూ.1,51,052లు విలువ గల చెక్‌ను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సమక్షంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ వ్యాపాడ చిరంజీవి, నూతనంగా ఎంపిక చేసిన కూటమి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ చేతులమీదుగా అందజేశారు. అచ్చంపేటలోని ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు పాల్గొన్నారు.

కంచుమర్తి దొరకు డాక్టరేట్

పిఠాపురం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన కంచుమర్తి దొరకు పాండిచ్చేరిలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ లభించింది. యూనివర్సిటీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఆయన కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆప్టిట్యూడ్ అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆర్టికల్స్‌ను పత్రికల్లో ప్రచురితం కావడంతో డాక్టరేట్ ప్రదానంచేసినట్లు దొర తెలిపారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

గొల్లప్రోలు, అక్టోబరు 21(ఆంధ్ర జ్యోతి): పట్టణంలోని ఆర్‌సీఎం చర్చి ఆవరణలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. పిఠాపురం సీఎంసీ ఆసుపత్రి వైద్యులు సుమారు 130 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి 30మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఆపరేషన్లు చేయనున్నారు. చర్చి పాస్టర్ జేమ్స్ భాను, వైద్యాధికారి వెంకటరత్నం, ఎస్ఎస్‌వీపీ అధ్యక్షుడు కాకాడ డేవిడ్ రాజు, సీఎంసీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'టీడీపీ సభ్యత్వ నమోదులో అగ్రగామిగా నిలపండి'

పిఠాపురం, అక్టోబరు 21(ఆంధ్ర జ్యోతి): టీడీపీ సభ్యత్వ నమోదులో పిఠాపురం నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ సూచించారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ పార్టీలో రూ.100తో సాధారణ సభ్యత్వంతో పాటు రూ.లక్షకు కొత్తగా శాశ్వత సభ్యత్వం ప్రవేశపెట్టారని తెలిపారు. టీడీపీ క్రియాశీలక సభ్యులకు అందించే ఇన్సూరెన్స్‌ను రూ.2లక్షలు నుంచి రూ.5లక్షలకు పెంచినట్టు చెప్పారు. టెలిగ్రామ్, వాట్సాప్, మన టీడీపీ యాప్ ద్వారా కొత్త సభ్యత్వాన్ని తీసుకోవడంతో పాటు పాత దానిని రెన్యువల్ చేసుకోవచ్చునని వివరించారు.

ఎన్విరాన్‌మెంటల్ ఏఈగా అభిలాష్

పిఠాపురం, అక్టోబరు 21: పిఠాపురం పురపాలక సంఘ కార్యాలయంలో ఎన్విరాన్‌మెంటల్ ఏఈగా వై.అభిలాష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన తుని నుంచి వచ్చారు.

'సీబీఎం ఆవరణలో ఏ కార్యక్రమాలు నిర్వహించరాదు'

కాకినాడ సిటీ, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): కాకినాడలోని సీబీఎం ఆవరణలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదని కలెక్టర్ హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం సీబీఎం గేటుకు కాకినాడ అర్బన్ తహశీల్దార్ పేరుతో ఉన్న హెచ్చరిక ఫ్లెక్సీ కట్టారు. హైదరాబాద్ కల్వరీ టెంపుల్ పాస్టర్ సతీష్ ఆధ్వర్యంలో గతేడాది చర్చి ఏర్పాటు చేశారు. సీబీఎం ఆవరణలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం జరగడంతో అప్పట్లో క్రైస్తవ సంఘాలు ఆందోళన చేపట్టాయి. తనకు అందిన ఫిర్యాదు మేరకు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న చర్చిపై చర్యలకు కలెక్టర్ ఉపక్రమించారు. ఇకపై ఈ సంస్థ ఆవరణలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతులు లేనవి ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.

'రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి'

కాకినాడ సిటీ, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలోని టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను అమలు జరపాలని, తమ సమస్యలు పరిష్కరించాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కరయ్య డిమాండ్ చేశారు. సీఐటీయూ కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశంలో భాస్కరయ్య మాట్లాడుతూ 2025, మార్చిలో అమరావతిలో జరిగే 7వ రాష్ట్ర మహాసభలో పలు అంశాలపై చర్చించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సి.గురుశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్నిరంగాల్లో ప్రజలను మోసం చేసిందని, ఈ ప్రభుత్వమైనా చెప్పిన మాట నిలబెట్టుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కోనేటి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మడక రాజు, రాష్ట్ర కోశాధికారి వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జనవాణిలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే

సర్పవరం జంక్షన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. కడపకు చెందిన మహిళ భూమి కబ్జాకు పాల్పడ్డారని భూమిలోకి ప్రవేశిస్తే చంపేస్తామని వివాహిత ఫిర్యాదు చేసిందన్నారు. ఈ విషయమై సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారులకు పంపి విచారణ చేసి న్యాయం చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పార్టీ లీగల్ సెల్ సభ్యులున్నారు.

ఎస్పీకి సత్కారం

కార్పొరేషన్(కాకినాడ), అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): అపోలో ఆస్పత్రి కాకినాడలో ఇటీవల బ్రెయిన్ డెడ్ కేసుల్లో అవయవాల తరలింపులో గ్రీన్‌చానల్‌కు సహకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్‌ను సోమవారం సత్కరించారు. అపోలో హాస్పిటల్ సీఈవో ఐవీ రమణ, డీజీఎంజీఆర్ మూర్తి, సర్జన్ డాక్టర్ జీవీ రావు, డాక్టర్ సీహెచ్ అనిల్‌కుమార్, డాక్టర్ ప్రగాఢ నాగేశ్వరరావు, డాక్టర్ సీ.కరుణాకర్‌రెడ్డి ఎస్పీ కార్యాలయంలో మెమొంటోతో సత్కరించారు.

'రాజకీయ కక్షతో నోటీసులు'

కలెక్టరేట్ (కాకినాడ), అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): రాజకీయ కక్షతో తనకు నోటీసులు ఇచ్చి వేధిస్తున్నారని కాజులూరు మండలం ఆర్యవటానికి చెందిన మాసాబత్తుల సత్యవతి ఆరోపించారు. ఈ మేరకు కాకినాడ జిల్లా జేసీ రాహుల్ మీనాకు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఆర్యవటంలో తాను వేసుకున్న తాటాకు పాకను తొలగించాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ కుటుంబం కుటుంబసభ్యులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని జేసీ దృష్టికి తీసుకెళ్లారు. తాను టీడీపీ కార్యకర్తనని, రెడ్డి సుబ్రహ్మణ్యం వర్గంలో ఉండేదాన్ని అని తెలిపారు. సుభాష్ వైసీపీ నుంచి టీడీపీలోకి చేరే తరుణంలో తాను కూడా విభేదించిన నేపథ్యంలో ఇప్పుడు టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. తన పాకను తొలగించాలని అధికారుల ద్వారా నోటీసులు ఇచ్చారన్నారు. తన పాకను తొలగించకుండా రక్షించాలని జేసీని కోరారు.

జిల్లాస్థాయి పోటీల్లో చెందుర్తి విద్యార్థుల ప్రతిభ

గొల్లప్రోలు రూరల్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయిలో జరిగిన సైన్స్ ప్రయోగాలు, గణితం క్విజ్ పోటీల్లో గొల్లప్రోలు మండలం చెందుర్తి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి బహుమతులు సాధించారు. క్రియా సంస్థ, అల్లం రాజు చారిటబుల్ ట్రస్టు సైన్స్ సెంటర్ సంయుక్తంగా పెద్దాపురంలో నిర్వహించిన పోటీల్లో పాఠశాల 5,6వ తరగతుల విద్యార్థులు జగ్గారపు భాగ్యలక్ష్మి, పలివెల గౌతమి వెంకటలక్ష్మి పది రూపాయిలతో మైక్రోస్కోప్ తయారుచేసి ప్రదర్శించారు. దీనికిగాను నగదు పురస్కారం, మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులను ఎంఈవోలు వెంకటేశ్వరరావు, శివప్రసాద్, హెచ్‌ఎం సావిత్రి, విద్యాకమిటీ చైర్మన్ జగ్గారపు శ్రీనివాస్‌లు అభినందించారు.


బహుమతులు అందిస్తున్న దృశ్యం

హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వం

ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప


పెద్దాపురం: సమావేశంలో మాట్లాడుతున్న చినరాజప్ప

పెద్దాపురం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మండలంలోని ఆర్‌బీపట్నం, జె.తిమ్మాపురం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన పల్లెపండుగ కార్యక్రమంలో జనసేన కాకినాడ జిల్లా ఇన్‌చార్జ్ తుమ్మల రామస్వామి (బాబు)తో కలిసి పాల్గొన్న రాజప్ప మాట్లాడుతూ ప్రజలు తమ ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి శంకు స్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో డి.శ్రీలలిత, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజాసూరిబాబురాజు, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ సభ్యురాలు తుమ్మల పద్మజ, కూటమి నేతలు మన్యం ప్రసన్నకుమార్, కల్తూరి శ్రీనివాస్, సానిపల్లి సురేష్, పెనుమర్తి దొరబాబు పాల్గొన్నారు.

సామర్లకోట: మహాత్మాగాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం రూ.70 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు సీసీరోడ్ల నిర్మాణాలకు రాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, బీజేపీ ఇంచార్జి వెంకటరమణలతో కలిసి కొబ్బరికాయలు కొట్టి శ్రీకారం చుట్టారు. సర్పంచ్ మేడిశెట్టి సుగుణమ్మ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడారు. కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డ్వామా ఏపీడీ పల్లాబత్తుల వసంతమాధవి, తహశీల్దార్ కవ్వూరి చంద్రశేఖరరెడ్డి, పెంకే వెంకటేష్, తోటకూర శ్రీనివాస్, కుర్రా నారాయణస్వామి, ఏపీవో జగదీశ్వరి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, మేడిశెట్టి నానీప్రసాద్, మాజీ ఎంపీపీ మేడిశెట్టి వీరభద్రం, ఎంపీటీసీ చిందాడ లక్ష్మీదుర్గ, అడ్డాల వెంకన్నబాబు, ముమ్మిడి సూరిబాబు తదితరులున్నారు.

'పల్లెలకు మహర్దశ'

కరప, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా పల్లెలకు మహర్దశ పట్టుకుందని టీడీపీ కాకినాడరూరల్ కో కో-ఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్(బాబి) తెలిపారు. వేళంగి, వాకాడ, పెదకొత్తూరు, సిరిపురం, జి.భావారం, యండమూరు గ్రామాల్లో రూ.70లక్షల విలువ చేసే పలు అభివృద్ధి పనులకు భూమిపూజ, శంకుస్థాపలు చేశారు. కార్యక్రమాల్లో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, పెంకే శ్రీనివాసబాబా, జనసేన పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడు గరగ జెమ్మి, చుండ్రు వెంకన్నరాయచౌదరి, డాక్టర్ బొండా వెంకన్నరావు, బండారు మురళి, దేవు వెంకన్న, సవిలే రాజేష్, దూడల నారాయుడు, ముమ్మిడి పుష్పలత, ఎంపీడీవో మట్టపర్తి అనుపమ తదితరులు పాల్గొన్నారు.


కరప మండలం వేళంగిలో మాట్లాడుతున్న బాబి

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



సర్పవరం: ఏపీఎస్పీలో అమరవీరులకు నివాళులర్పిస్తున్న సిబ్బంది, సామర్లకోటలో నివాళి

సర్పవరం జంక్షన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రమణయ్యపేట ఏపీఎస్పీ 3వ బెటాలియన్‌లో అదనపు కమాండెంట్ ఎస్ దేవానందరావు ఆధ్వర్యంలో సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్మృతి పెరేడ్‌లో పుష్పులతో విశేషాంకరణ చేసిన అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళులర్పించారు. దేవానందరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకోవాల్సిన కర్తవ్యం ప్రతీ ఒక్కరిపై అమరవీరుల కుటుంబ సభ్యుల సంక్షేమం, అభివృద్ధి కోసం తమ వంతు సహకారం ఉంటుందన్నారు. బెటాలియన్‌లో అమరులైన 16మంది పోలీసు కుటుంబ సభ్యుల క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకుని జ్ఞాపికలు అందించారు. ముందుగా అసిస్టెంట్ కమాండెంట్ మురళీకుమార్ ఈ ఏడాది దేశంలో విధి నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బంది పేర్లను చదివి వినిపించారు. కార్యక్రమంలో మోహన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఎం.మోహనరావు, మాజీ ఆర్మీ ఆఫీసర్ పి.ప్రసాదరెడ్డి, యూనిట్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ లక్ష్మి, డాక్టర్ సునీల్, ఆర్ఐలు బి.రామకృష్ణ, విశ్వేశ్వరరావు, రవిశంకర్, రాము పాల్గొన్నారు.

పెద్దాపురం: పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని డీఎస్పీ డి.శ్రీహరిరాజు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులు పాత్ర ఎంతో ఉందన్నారు. సీఐ క్రాంతికుమార్, ఎస్ఐ వి.మౌనిక, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సామర్లకోట: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు పురస్కరించుకుని సామర్లకోట పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు స్థానిక చిరు వ్యాపారులు, ఆటో డ్రైవర్లతో కలిసి స్టేషన్ సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్టేషన్ సెంటర్ అవుట్‌పోస్టు పోలీస్టేషన్ ఎదుట పోలీసు అమరవీరుల చిత్రపటాలకు పూలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐ శ్రీకృష్ణభగవాన్, అడపా గరగారావు, మురళీమోహన్ తదితరపోలీసులు పాల్గొన్నారు.

'పాస్టర్లకు గౌరవ వేతనం అమలులోకి తీసుకురావాలి'

కాకినాడ సిటీ, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పాస్టర్లకు గౌరవ వేతనం తిరిగి అమలులోకి తీసుకురావాలని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు మోసా అబ్రహం, కౌన్సిల్ ప్రతినిధులు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను సోమవారం ఆయన నివాసంలో కలిసి కోరారు. గతంలో రాష్ట్రంలో 8596మంది పాస్టర్లు గౌరవ వేతనం పొందేవారని, ఈ పథకాన్ని తిరిగి అమలులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ కాకినాడ జిల్లా చిల్డ్రన్ వింగ్ అధ్యక్షుడు కాసరపు సింహాద్రి, జిల్లా ఎస్సీ సంక్షేమ వింగ్ అధ్యక్షుడు టీఎస్ రాజు, జిల్లా కోఆర్డినేటర్ ఉదయ్‌కుమార్, కాకినాడ సిటీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్, సిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మోజెస్ కుమార్, సిటీ కార్యదర్శి వనమాటి సుందర్, ఎస్సీ సంక్షేమ వింగ్ అధ్యక్షుడు టి.సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.


మంత్రి సుభాష్‌కు వినతిపత్రం అందజేస్తున్న క్రిస్టియన్ కౌన్సిల్ ప్రతినిధులు

'అర్జీలకు సత్వర పరిష్కారం'

కార్పొరేషన్(కాకినాడ), అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కాకినాడ నగరపాలకసంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ తెలిపారు. కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 9.30గంట నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్‌కు 16మంది ఫోన్ చేసి సమస్యలు వివరించారు. ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో నేరుగా ప్రజలనుంచి 38 అర్జీలు అందాయి. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మనోహర్, ఎంహెచ్ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ శిరీష్, ఏసీపీ నాగశాస్త్రులు, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషనర్ మేనేజర్ డి.వెంకట్రాజు పాల్గొన్నారు.

'అర్జీలను పరిష్కరించాలి'

పెద్దాపురం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీవో కట్టెడ్డి శ్రీరమణి అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సుమారు 6 అర్జీలు అందినట్టు ఆర్డీవో తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో మాధవరావు, తహశీల్దార్ సీహెచ్ వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

'బ్రాందీషాపు తొలగించాలి'

కలెక్టరేట్(కాకినాడ), అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): కాకినాడ 37వ డివిజన్ కచేరిపేటలో యూటీఎఫ్ టీచర్స్ హోం పక్కన ఏర్పాటు చేసిన బ్రాందీషాపును తొలగించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో జేసీ రాహుల్‌మీనాకు సోమవారం వినతిపత్రం అందజేశారు. వినతి ఇచ్చినవారిలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నగర అధ్యక్షురాలు భూలక్ష్మి,సీఐటీయూ నగర కన్వీనర్ వెంకటరమణ, కోకన్వీనర్ వీరబాబు ఉన్నారు.

మహాన్నదానం

సామర్లకోట, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఇటీవల జరిగిన గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు పురస్కరించుకుని సామర్లకోట లారీ స్టాండ్ అసోసియేషన్ ఆవరణలో సోమవారం కమిటీ ప్రతినిధులు ఏర్పాటుచేసిన మహాన్నదాన కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. రాజప్ప తనయుడు రంగనాగ్ వడ్డించి అన్నదానాన్ని ప్రారంభించారు. సుమారు 6 వేల మంది స్వీకరించారు. బ్రౌన్‌పేట వద్ద కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద రంగనాగ్ అన్నదానం ప్రారంభించి పేదలకు వస్త్రదానం చేశారు.

కొంగోడులో గ్రామ సభ

కరప, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొంగోడులో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. తహశీల్దార్ నందిపాటి సత్యనారాయణ మాట్లాడుతూ రీ-సర్వే నిర్వహించే సమయంలో రైతులు దగ్గరుండి తమ భూములను సమగ్రంగా సర్వే చేయించుకోవాలని, డాక్యుమెంట్లు, పాస్‌బుక్కుల్లో తేడాపాడా లుంటే సరిచేయించుకోవాలని సూచించారు.

నూతన ఇసుక విధానంతో నష్టపోతున్నాం


ఆందోళన నిర్వహిస్తున్న క్వారీలారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

గొల్లప్రోలు రూరల్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): నూతన ఇసుక విధానంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామంటూ క్వారీ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం చేబ్రోలులోని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నివాసం వద్ద ఆందోళన నిర్వహించారు. కొంతకాలంగా ఇసుక లేక, గ్రావెల్ రవాణాకు వీలు లేక లారీలు దాదాపు ఖాళీగా ఉన్నాయని ప్రతినిధులు తెలిపారు. లారీలకు ఫైనాన్స్ కట్టుకోలేని దుస్థితిలో ఉన్నామని.. గత ప్రభుత్వ హయాంలో లారీ ఓనర్లు, డ్రైవర్లు, క్లీనర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డామని, కూటమి ప్రభుత్వం రావడంతో తమ కష్టాలు తీరతాయని ఆశించామని అయితే నూతన ఇసుక విధానంతో తమకు మరిన్ని ఇబ్బందులు వచ్చాయన్నారు. లారీలు, ట్రాక్టర్లు, బండ్లు ద్వారా ఉచితంగా ఇసుక రవాణాకు అవకాశం కల్పించడంతో లారీలకు పని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బండ్లు, ట్రాక్టర్లు ద్వారా తెచ్చిన ఇసుకను తాము కొనుగోలు చేయాల్సి వస్తున్నదని తెలిపారు. ఇసుక బుకింగ్ వల్ల రోజుకి ఒక ట్రిప్పు కూడా వేసే పరిస్థితి లేదన్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చొరవ తీసుకుని కూటమి ప్రభుత్వం ఇసుక విషయంలో లారీల పట్ల సానుకూల నిర్ణయం తీసుకునేలా చూడాలని కోరుతూ పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావుకు వినతి అందజేశారు.

'నా భూమిని కాపాడండి'

పోర్జరీ డాక్యుమెంట్లుతో తనకు ఉన్న భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని దాడి శ్రీను ఆవేదన వ్యక్తం చేసి చేబ్రోలులోని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నివాసంలో సోమవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశాడు. కొత్తపల్లి మండలం యండపల్లిలో తనకు 3.38 ఎకరాల పొలం ఉందని, దానిని పోర్జరీ సంతకాలతో పెనుపోతుల కృష్ణబాబు రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని శ్రీను చెప్పాడు. దీనిపై పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినా స్పందన కరవైందని డిప్యూటీ సీఎం జోక్యం చేసుకుని తన భూమిని కాపాడి, తన ప్రాణాలకు రక్షణ కల్పించాలని అతడు కోరాడు.

కోలంకలో పంటకాలువ కబ్జా

రైతులు ఫిర్యాదు చేసినా స్పందించని అధికారులు


కోలంకలో పంటకాలువను పూడ్చివేసిన దృశ్యం

పిఠాపురం రూరల్, అక్టోబరు 21(ఆంధ్ర జ్యోతి): పిఠాపురం మండలం కోలంకలో పంటకాలువ కబ్జాకు గురైంది. రియల్టర్లు కాలువను పూడ్చివేసి ఆక్రమించుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోలంకలోని గ్రామకంఠం సర్వే నెంబరు 275లో పరగడ దొడ్డి, దేవుని మాన్యంకు వెళ్లే పంటకాలువ ఉంది. దీని ద్వారా సుమారు 150 ఎకరాల్లోని పంటపొలాలకు సాగునీరు అందుతోంది. ఇటీవల ఎల్‌ఎన్‌పురం గ్రామంలో లేఅవుట్ వేస్తున్న వారు ఈ కాలువను ఆక్రమించి పూడ్చివేశారు. బహిరంగంగా పంటకాలువను పూడ్చివేసినా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం విమర్శలకు గురవుతున్నది. ఇదే విషయంపై కోలంక పంచాయతీ కార్యదర్శి కాలువను పూడ్చివేసిన విషయంపై పిఠాపురం తహశీల్దారు, ఇరిగేషన్ ఏఈ, ఎల్‌ఎన్‌పురం పంచాయతీ కార్యదర్శికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇది జరిగి నెలరోజులు గడుస్తున్నా నేటికి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు పంటకాలువను పూడ్చిన ప్రాంతంలో రోడ్డును నిర్మిస్తున్నారని వారు తెలిపారు. అధికారులు తక్షణం స్పందించి పూడ్చిన పంటకాలువను తిరిగి తవ్వించి కాలువను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ట్యాక్స్ చెల్లించని వాహనాలకు జరిమానా

రౌతులపూడి, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): రోడ్డు ట్యాక్స్ చెల్లించని వాహనాలపై కత్తిపూడి ఎమ్‌వీఐ బి.శ్రీనివాస్ సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఏడు వాహనాలను గుర్తించి రూ.85వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువగా ట్యాక్స్ చెల్లించని గూడ్స్ వాహనాలు, ట్రాక్టర్స్‌ని గుర్తించడం జరిగిందని తెలిపారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక



చింతూరు, వై.రామవరం మండలం బొడ్డగండిలో పోలీసుల ర్యాలీ

పోలీసు అమరవీరులకు నివాళి

చింతూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సోమవారం చింతూరులో అమరులకు నివాళులర్పించారు. పోలీసులు, సీఆర్పీఎఫ్ జవాన్లు చింతూరు సెంటర్లో ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమర వీరులు ఉద్యోగ నిర్వహణలో చేసిన కొనియాడుతూ నినాదాలు చేశారు. ఎస్ఐ పి.రమేష్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పాఠశాలలు, కళాశాలల్లో వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తు న్నట్టు చెప్పారు. ప్రజలు పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మోతుగూడెం: మోతుగూడెం ఎస్ఐ శివ నారాయణ ఆధ్వర్యంలో మోతుగూడెం స్టేషన్ సిబ్బంది, ఏపీఎస్పీ పోలీసులు అమరవీరులకు జై నినాదంతో ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల స్థూపానికి ఎస్ఐ పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీమవరపు బాలకృష్ణ, సర్పంచ్ ఆకేటి సీత, ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, ఏఎస్ఐలు సూర్యనారాయణ, రాజేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ సస్సీ, సిబ్బంది పాల్గొన్నారు.

వై.రామవరం మండలం బొడ్డగండి పంచాయతీ డొంకరాయి పోలీస్ స్టేషన్ సిబ్బంది, సీ ఆర్పీఎఫ్ సిబ్బంది డొంకరాయి జడ్పీ హైస్కూలు విద్యార్థులతో కలిసి ఎస్ఐ శివకుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డొంకరాయి సెంటర్లో మానవహారం నిర్మించారు. కూంబింగ్ చేస్తుండగా విద్యుదాఘాతంతో మృతి చెందిన సీఆర్పీఎఫ్ ఏఎస్ఐ పి.తిరునావుకారసు ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు.

ఐటీడీఏ గ్రీవెన్స్‌కు 57 అర్జీలు

రంపచోడవరం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 57 దరఖాస్తులు అందాయని సబ్ కలెక్టరు కల్పశ్రీ తెలిపారు. ఆమె ఏపీవో(జీ) డీఎస్పీ రమణతో కలిసి అర్జీలు స్వీకరించారు. అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వలస-కోట, కాకవాడ- వేములకొండ వరకు తారు రోడ్డు వేయాలని, కన్నేరు కాలువకు వంతెన ఏర్పాటు చేయాలని, చిన్నరేవుల గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తను నియమించాలని, పందిరిమామిడికోటలో వాటర్ ట్యాంక్ పనులు చేపట్టాలని, వేములకొండ అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ నిర్మించాలని, వేములకొండ పంచాయతీ పరిధిలోని గ్రామాలకు పూర్తిస్థాయిలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని, వేములకొండ-కొత్తవీధి సీసీ రోడ్డు వేయాలని, భూ సమస్యలను పరిష్కరించాలని, పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులు అందాయి. ఎస్డీసీ జాన్ రాజ్, డిప్యూటీ డైరెక్టర్లు విజయశాంతి, షరీఫ్, ఏపీడీ డేగలయ్య, డీఈవో మల్లేశ్వరరావు, డాక్టర్ వెంకట ఇందిర, డీఎల్డీవో కె.కోటేశ్వరరావు, ఈఈలు రవికుమార్, సుబ్బయ్య, తహసీల్దారు ఏఎస్పీ సత్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాసదొర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న సబ్ కలెక్టరు కల్పశ్రీ

'జనావాసాల మధ్య మద్యం దుకాణం వద్దు'

వీఆర్ పురం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జనావాసాల్లో మద్యం దుకాణం ఏర్పాటుచేసే ఆలోచన మానుకోవాలని మహిళలు డిమాండ్ చేశారు. సోమవారం వారు ఈ మేరకు ఆందోళన చేపట్టారు. రేఖపల్లి గ్రామం మధ్యలో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని మూడు రోజులుగా అధికారులకు విన్నవిస్తున్నా, చుట్టుపక్కల కుటుంబాల వారు రోడ్డెక్కి నిరసన తెలుపుతున్నా అక్కడే షాపు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై తహసీల్దారుకు, పోలీసు శాఖకు మెమెరాండం ఇచ్చామన్నారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారికి 10 అడుగుల దూరమేనని, ఒకపక్క గుడి, మరోపక్క ఆసుపత్రి ఉన్నాయన్నారు. చీకటిపడ్డాక ఆవైపు వెళ్లడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మద్యం షాపు ముందు ద్విచక్ర వాహనచోదకులకు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. మండల స్థాయి అధికారులు చొరవ చూపి మద్యం షాపును గ్రామ శివారులో ఏర్పాటుచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఇక్కడి నుంచి మద్యం షాపు మార్చని పక్షంలో కలెక్టర్, ఐటీడీఏ పీవోల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

డీఎస్సీలో జీవో నెం.3 అమలు చేయాలి

చింతూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్లేరులో ఆదివాసీలు సోమవారం గ్రామ సభ నిర్వహించారు. డీఎస్సీ-2024 నియామకాల్లో జీవో నెం.3 అమలు చేయాలని తీర్మానించారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడె మురళి మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనేతరులకు ఉద్యోగ అవకాశాలు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. ఆదివాసీలు తమ హక్కుల పరిరక్షణకు ఉద్యమబాట పట్టాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆదివాసీలు ప్రతి గ్రామంలో సభలు నిర్వహించి జీవో నెం.3 అమలు కోరుతూ తీర్మానాలు చేయాలని కోరారు. గ్రామ పెద్దలు సోడె పొద్దయ్య, పొడియం నారాయణ, సోడి రెడ్డి, బంధం రాజు, సోడె రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ ఉచిత శిక్షణ దరఖాస్తు గడువు పొడిగింపు

రంపచోడవరం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏజెన్సీలోని డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ దరఖాస్తుగడువును ఈ నెల 25 వరకు పొడగించినట్టు ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం తెలిపారు. పూర్తి వివరాలకు వైటీసీ మేనేజరును 7569098197 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

సోకులేరు వాగులో గల్లంతైన యువకుడు మృతి

మోతుగూడెం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం పరిధిలోని సోకులేరు వాగులో గల్లంతైన యువకుడి మృతదేహం సోమవారం లభించింది. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలుకు చెందిన కరణం రవితేజ (22) పది మంది స్నేహితులతో కలిసి ఈ నెల 18న సోకులేరు వచ్చాడు. వాగులో స్నానాలు చేస్తుండగా రవితేజ కనిపించలేదు. దీనిపై వారు మోతుగూడెం పోలీసులకు సమాచారం అందించారు. అతడి ఆచూకీ కోసం గజ ఈతగాళ్లతో గాలించగా రవితేజ మునిగిపోయిన కిలో మీటరు దూరంలో అతడు విగత జీవిగా కనిపించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మోతుగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


రవితేజ (పాత చిత్రం)

రామిరెడ్డి కుటుంబీకులకు మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి పరామర్శ

దేవీపట్నం, అక్టోబరు 21 (ఆంధ్ర జ్యోతి): వి.రామన్నపాలెం మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకుడు బుడమల రామిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు సోమవారం ఆ గ్రామానికి వెళ్లి రామిరెడ్డి భౌతిక కాయం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నాయకులు మర్రిచెట్ల వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి మట్టా మెహర్‌బాబా గౌడ్, కొండల చినకొండారెడ్డి, ఎల్లేటి మోహన్, బసవ హరిశ్చంద్రరెడ్డి పాల్గొన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేం

ప్రత్తిపాడు సీఐ సూర్య అప్పారావు

పోలీసు అమరవీరుల దినోత్సవం

ప్రత్తిపాడు, అక్టోబరు21 (ఆంధ్రజ్యోతి): పోలీసుల అమరవీరుల త్యాగాలు మరవలేనివని ప్రత్తిపాడు సీఐ బి.సూర్య అప్పారావు అన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, పోలీసుల ర్యాలీని సీఐ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ, సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కర్తవ్యాన్ని నిర్వహిస్తూ ఉగ్రవాద, తీవ్రవాద చర్యలు వ్యతిరేకిస్తూ సంఘ విద్రోహ శక్తుల నుంచి ప్రజల దానమాన, ప్రాణ, రక్షణ కోసం ఎందరో పోలీసులు, అధికారులు అమరుల అవుతున్నారని వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం సీఐ, ఎస్ఐ లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు సెంటర్‌లో పోలీసులు, విద్యార్థులు మానవహారం నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించారు.

జగ్గంపేట: కాకినాడలోని పోలీస్ పేరేండ్ గ్రౌండ్‌లో పోలీసు అరమవీరుల దినోత్సవం కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరై అమరవీరుల స్థూపం వద్ద పూలదండలతో అంజలి ఘటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎండా, వానా సైతం లెక్క చేయకుండా పనిచేసి ప్రాణాలు విడిచిన పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, కుంచే రాజా తదితరులు పాల్గొన్నారు.

తుని రూరల్: తుని పోలీస్‌స్టేషన్లో స్టేషన్ సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులతో కలిసి సీఐ గీతా రామకృష్ణ పోలీసుల అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. సీఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో వీర మరణం, సీఆర్పీఎఫ్ జవాన్లు, పోలీసుల సేవలు చిరస్మరణీయమన్నారు. చైతన్య ర్యాలీలు, స్కూల్స్ కాలేజీల్లో వ్యాసరచన, డిబేట్ వంటి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశామన్నారు. సిబ్బంది సూరిబాబు, హెడ్ కానిస్టేబుల్ యాదవ్, హోంగార్డులు పాల్గొన్నారు.

అన్నవరం: గ్రామంలో విద్యార్థులతో కలసి అన్నవరం ఎస్ఐ హరిబాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పోలీస్ అమరవీరులు, ఫ్రెండ్లీ పోలీసింగ్, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, డ్రగ్స్, బాలికల రక్షణ తదితర అంశాలపై వివరించారు. సత్యదేవా జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో పోలీసులు, విద్యార్థులు మానవహారం, అన్నవరంలో ర్యాలీలో ఎస్ఐ, విద్యార్థులు


తునిలో నివాళులర్పిస్తున్న పోలీసులు

ప్రజా అవసరాలు తీర్చేందుకు పల్లె పండుగ వారోత్సవాలు

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, అక్టోబరు21 (ఆంధ్రజ్యోతి): ప్రజల అవసరాల తీర్చేందుకు ఈ పల్లె పండుగ వారోత్సవాలు కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేటలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జనసేన జగ్గంపేట ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్, డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మిలతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. జగ్గంపేట, సీతానగరం, గొల్లలగుంట గ్రామాల్లో నిర్మిస్తున్న సిమ్మెంటు రోడ్డుకు, డ్రైన్‌లకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్గంపేట పంచాయతీ పరిధిలోని రూ.3.28కోట్లు నిధులతో పనులు ప్రారంభిస్తున్నామని, రెండో సచివాలయానికి రూ.1.33కోట్లుతో 1వ సచివాలయానికి రూ.40లక్షలు, 3వ సచివాలయానికి రూ.65లక్షలు ఈ పంచాయతీలో సీతానగరం గ్రామానికి రూ.70లక్షలు, 5వ సచివాలయంలో కాపు కల్యాణ మండపం నుంచి జగన్ కాలనీకి రూ.80లక్షలతో రోడ్డు వేయడం జరుగుతుందని తెలియజేశారు. జగ్గంపేటలో ప్రతీ ఇంటికి సురక్షితమైన తాగునీరు, వాడుకోవడానికి నీరు కోసం వేర్వేరుగా కుళాయిల ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమాల్లో ఎస్‌వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, అత్తులూరి నాగబాబు, వేములకొండ జోగారావు, బచ్చల సుధీర్, బస్వా చినబాబు, బుర్రి సత్తిబాబు, పిలా మహేష్, నాండ్ల చిరంజీవి, సూరంపాలెం బాలు సీడీపీవో పూర్ణిమ పాల్గొన్నారు.


భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

మారనున్న పల్లెల ముఖచిత్రం

తొండంగి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పల్లె పండుగలో చేపడుతున్న అభివృద్ధి పనుల ద్వారా పల్లెల ముఖచిత్రం పూర్తిగా మారుతుందని టీడీపీ సీనియర్‌నేత యనమల రాజేష్ అన్నారు. ఆయన రావికంపాడు, పిఇ చిన్నయ్యపాలెం గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమంలో సీసీరోడ్లకు భూమి పూజ చేశారు. రోడ్లు, డ్రైన్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నందున గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారుతాయన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన గొప్పకార్యక్రమం పల్లెపండుగన్నారు. టీడీపీ బీసీ సెల్ మండలాధ్యక్షులు కొయ్యా రామకేశవ, నరహరిశెట్టి సూర్య ప్రకాష్, వడ్డి రాంబాబు, ములికి రామకృష్ణ, తంగెళ్ళ శ్రీను, అరిగెల నర్సింహమూర్తి, సిద్దా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


తొండంగి మండలం పిఇ చిన్నయ్యపాలెంలో సీసీరోడ్లకు భూమి పూజ చేస్తున్న రాజేష్

గ్రావెల్ తవ్వకాల తనిఖీ

ఎక్సకవేటర్, జేసీబీ సీజ్

గండేపల్లి, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామం ప్రగతి ఇంజనీరింగ్ కాలేజీ వెనుక గుళ్లమెట్టపై ప్రభుత్వ అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయని సమాచారం రావడంతో సోమవారం రాజమహేంద్రవరం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, గణులు భూగర్భశాఖాధికారులు, గండేపల్లి రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. ఎప్పటి నుంచి మట్టి తవ్వుతున్నారో అక్కడున్న వారి నుంచి వివరాలు సేకరించారు. సుమారు 440.4 క్యూబిక్ మీటర్ల గ్రావెల్ తవ్వినట్లు అధికారులు గుర్తించారు. అక్రమంగా మట్టి తవ్వడంపై జరిమానా విధించారు. వాస్తవంగా తవ్విన గ్రావెల్ విలువ రూ.73,326, దానికి జరిమానా రూ.2,46,642 విధించగా మొత్తం రూ.3,19,968 చెల్లించాలన్నారు. అక్కడ తవ్వకానికి సిద్ధంగా ఉన్న ఎక్సకవేటర్, జేసీబీని సీజ్ చేశారు. జరిమానా సొమ్ము లు చెల్లిస్తే ఎక్సకవేటర్, జేసీబీను విడుదల చేస్తామని చెప్పి వాటిని గండేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమ మట్టితవ్వకాపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.


గుళ్లమెట్టపై తనిఖీ చేస్తున్న అధికారులు

అన్నవరం రైల్వే స్టేషన్లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

తుని రూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): అన్నవరం రైల్వే స్టేషను ఒకటో నెంబరు ప్లాట్‌ఫామ్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది నట్టు తుని రైల్వే పోలీసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత వ్యక్తి అనా రోగ్యంతో మరణించి ఉంటాడని, అతడి వయసు 35 నుంచి 40 సంవత్సరాలు ఉండొచ్చని భావిస్తున్నారు. నీలం రంగు టీ షర్టు, ముక్కుపొడి రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. ఎటు వంటి ఆధారాలు లేకపోవడంతో కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి సంబంధికులు ఎవరైనా ఉంటే తుని రైల్వే పోలీసులను గానీ, 94906 19020 నెంబర్లో గానీ సంప్రదించాలని ఎస్ఐ జి.శ్రీనివాసరావు కోరారు.



ప్రత్తిపాడు, తునిల్లో వర్షం

ప్రత్తిపాడు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా సోమవారం రాత్రి ప్రత్తిపాడులో వర్షం కురిసింది. సాయంత్రం వరకు ఎండ వాతావరణం ఏర్పడి తర్వాత నుంచి వర్షం పడింది.

తుని రూరల్: మెట్టలో ముసురు కమ్మింది. ఆకాశం మేఘావృతమై జల్లులతో ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షానికి తునిలో రోడ్లు జలమయమై డ్రైన్లు రోడ్లపై ప్రవహించాయి.


ప్రత్తిపాడులో కురుస్తున్న వర్షం

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డవారికి జరిమానా, జైలు

జగ్గంపేట, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు గత వారం రోజులుగా జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి పోలీస్‌స్టేషన్ల నందు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. వారిని పెద్దాపురం కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ జి. కృష్ణ శేషచార్య ఆరుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున రూ.60వేలు జరిమానా విధించారు. మరో ఏడుగురికి రెండు రోజులు పాటు జైలు శిక్ష విధించినట్లు జగ్గంపేట సీఐ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

మహిళపై అత్యాచారయత్నం

తుని రూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): తునికి చెందిన మహిళపై ఒక వ్యక్తి అత్యాచారయత్నం చేయడంతో ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. తుని పట్టణ సీఐ గీతరామకృష్ణ చెప్పి తెలిపిన వివరాల ప్రకారం... తునిలోని వీరారపేటకు చెందిన ఎం.పార్వతి అనే గృహిణిపై అదే ప్రాంతానికి చెందిన ఎం.అఖిల్‌బాబు ఇంటిలోకి చొరబడి అత్యాచారం యత్నం చేయగా మహిళ ఆ వ్యక్తి పురుషాంగంపై బ్లేడుతో దాడి చేసి గాయపరిచినట్టు తెలిపారు.

మద్యం లైసెన్సు ఎవరిపేర వచ్చిందో చెప్పాలి

'పీసా' గ్రామ సభలో వైసీపీ మహిళా ప్రజాప్రతినిధుల డిమాండ్

ఎటపాక, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మారినా పెత్తనం ఇంకా వైసీపీ వారిదే అన్నట్టు పరిపాలన సాగుతోం దన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మద్యం షాపు ఏర్పాటు ఆమోదం కోసం ఎటపాకలో సోమవారం నిర్వహించిన 'పీసా' గ్రామ సభ ఇందుకు ఉదాహరణగా నిలుస్తోంది. ఎటపాకలో మద్యం షాపు మంజూరు కాగా ఏర్పాటుకు గ్రామసభ ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో పీసా గ్రామసభ నిర్వహించారు. ఎవరి పేరున లైసెన్స్ వచ్చిందో తమకు చెప్పాలని, ఆ వ్యక్తి గ్రామసభకు హాజరవ్వడంతో పాటు ఐటీడీఏ అధికారులు సభకు రావాలని డిమాండ్ చేశారు. కోరం లేక గ్రామసభ వాయిదా వేయాలని సెక్రటరీకి సూచించారు. దీంతో సభ నుంచి వైసీపీ ప్రజాప్రతినిధులు వెళ్లిపోయారు. సర్పంచ్ (టీడీపీ), ఎనిమంది వార్డు సభ్యులు, సుమారు 60 మంది గ్రామస్తులు ప్రత్యక్షంగా మద్యం షాపు ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. అయితే గ్రామ సెక్రటరీ పద్మావతి వైసీపీ ప్రజాప్రతినిధులకు వత్తాసు పలుకుతూ సభను ముందుకు జరగనివ్వలేదు. వారి అభ్యంతరాలను పేర్కొంటూ కోరం, అధికారులు లేనందున ఈ నెల 24వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.. దాంతో వెంటనే సర్పంచ్ వెంకటేశ్వర్లు, స్థానికులు, టీడీపీ నాయకుడు పాటి సంపత్ కలుగజేసుకుని వాయిదా ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. ఈ క్రమంలో గ్రామ సెక్రటరీతో సర్పంచ్, స్థానికులు, టీడీపీ నాయకులు వాగ్వాదానికి దిగారు. దాంతో తహసీల్దారు కారం సుబ్బారావు, ఎక్సైజ్ సీఐ, ఇతర అధికారులు సభకు వచ్చి.... మద్యం షాపు ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కోరారు. అయినా సెక్రటరీ పద్మావతి కొన్ని గంటలపాటు ససేమిరా అన్నారు. అధికారులు గ్రామ సభలో పర్యవేక్షిస్తున్నా సమారు 2 గంటల పాటు గ్రామ సభను సెక్రటరీ ముందుకు నడపలేదు. ఉన్నతాధికారుల నుంచి గ్రామ సెక్రటరీకి ఫోన్లు రావడంతో చివరకు సాయంత్రం వేళ ఆమోదం తెలిపినట్టుగా ప్రకటించారు.

కూనవరం: కొన్ని రోజులుగా మద్యం షాపు ఎక్కడ పెట్టాలన్న సందిగ్ధంలో ఉన్న అధికారులు సోమవారం పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. కూనవరం, టేకులబోరులో మద్యం షాపు నిర్వహించాలని వివిధ రాజకీయ పార్టీల నేతలు అధికారులకు విజ్ఞప్తి చేశారు. చివరకు కూనవరంలో నిర్వహించాలని ప్రజలు తీర్మానం చేశారు. టేకులబోరు ప్రజలను గ్రామసభకు పిలవలేదంటూ జనసేనకు చెందిన వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు సభ నుంచి వాకౌట్ చేశారు. తమనూ గ్రామసభకు పిలవలేదని వైసీపీ ప్రజాప్రతినిధులు వెళ్లిపోయారు.



సత్యదీక్ష సామగ్రి పంపిణీ

ప్రత్తిపాడు, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): సత్యదీక్ష మాలధారణ ప్రతీ ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా ధరించాలని సత్యదీక్షప్రచార కర్త నల్లమిల్లి కృష్ణబాబు, అన్నవరం దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యుడు సింగిలిదేవ్ సత్తిరాజు కోరారు. ప్రత్తిపాడు, ధర్మవరంలో సోమవారం సత్యదీక్ష మాలధారణ చేసే భక్తులకు ఇతర పూజా సామగ్రిని వారు పంపిణీ చేశారు. ఈ నెల 27న అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి దీక్షలు ప్రారంభమై 27రోజులు పాటు కొనసాగుతాయన్నారు. సత్య దీక్ష పరుల నూతన వస్త్రాలు, పూజా విధాన పుస్తకాలను తిరుపతి, సోమరాయణంపేట, పాలెం, పెందుర్తి, వేలంక, గౌరంపేట, సూళ్ళురుపేట గ్రామాలకు చెందిన భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో మాచవరపు వీరభద్రరావు, తంగెళ్ళ రాంబాబు, దొడ్డిపట్ల వరలక్ష్మి, నల్లమిల్లి సూర్యకుమారి, ఎస్.వీర వెంకట అనంతలక్ష్మి, వెంకట దుర్గ, అనూష పాల్గొన్నారు.

ల్యాండ్ రీ సర్వేలను నిర్వహించాలి

ప్రత్తిపాడు, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): ల్యాండ్ రీ సర్వేలను సమర్ధవంతంగా నిర్వహించాలని తహశీల్దార్ ఎం.సూర్యప్రభ కోరారు. తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం మండల సర్వే సిబ్బంది, రెవెన్యూ సిబ్బందికి ల్యాండ్ రీ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ అక్టోబరు 22 నుంచి నవంబరు 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామసభల్లో ల్యాండ్ రీ సర్వేలో సవరణలు, భూ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. 15రోజుల్లో వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మంగళవారం నుంచి బురదకోట నుంచి ఈ సర్వే ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో రీ సర్వే టీడీ వీఎల్ కల్యాణి, ఏవో పుణ్యవతి ఉన్నారు.

సరస్వతి విగ్రహాన్ని ధ్వంసం చేసినవారిని అరెస్ట్ చేయాలి

ప్రత్తిపాడు, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): లంపకలోవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సరస్వతి దేవి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని విశ్వహిందూ పరిషత్, హిందూ ధర్మ రక్షణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సంఘాల ప్రతినిధులు కందా వీరస్వామి, కర్రి ధర్మరాజు, రామకుర్తి రాజబాబుల బృందం సోమవారం తహశీల్దార్ ఎం.సూర్యప్రభకు వినతిపత్రం అందజేశారు. విగ్రహం ధ్వంసం చేసి 10 రోజులు గడుస్తున్నా దీనికి సంబంధించిన వ్యక్తులను అరెస్ట్ చేయకపోవడం దారుణమన్నారు.

32 పనులకు రూ.30లక్షలు ఖర్చు

కిర్లంపూడి, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీకి సంబంధించి 2023-24 సంవత్సరకాలంలో 32 పనులకు రూ.30లక్షలు ఖర్చు చేసినట్టు డీఆర్పీ రామారావు తెలిపారు. శృంగరాయునిపాలెంలో సోమవారం గ్రామ సభ సర్పంచ్ పట్టు చంటిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామస్తులు హాజరయ్యారు. రోడ్లకు ఇరువైపులా వేసిన కొబ్బరిమొక్కలు, కూలీల మస్తర్లు దిద్దివేయడం గుర్తించినట్టు తెలిపారు. గ్రామంలో జరిగిన పనులు పరిశీలించారు. సభలో ఉప సర్పంచ్ బొజ్జపు శ్రీను, ఎంపీటీసీ గరగా గోవిందు, కరణం బూరయ్య, కాసా సంతోష్, ఏపీవో నాయుడు, జేఈ కుమారి, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్ జగ్గారావు ఉన్నారు.

20 లీటర్ల సారా స్వాధీనం

కిర్లంపూడి, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): గెద్దనాపల్లిలో ఏలేరు కాలువ గట్టును ఆనుకుని సారాబట్టీ నిర్వహిస్తున్న కిర్లంపూడి ఎస్ఐ సతీష్‌కుమార్‌కు వచ్చిన సమాచారంతో సోమవారం దాడి చేశారు. సుమారు 500 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సారా తయారీకి పాల్పడుతున్న గెద్దనాపల్లికి చెందిన వి.శ్రీనును అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

ఉచిత దంత వైద్య శిబిరం

గండేపల్లి, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య పరీక్షా శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ హర్ష మల్టీ స్పెషాల్టీ దంత వైద్యశాల డాక్టర్స్ వివిఎస్‌కె శ్రీహర్ష, వి.సౌమన్య సహకారంతో పరీక్షలు చేశారని తెలిపారు. 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

స్వాములకు భిక్ష ఏర్పాటు

కిర్లంపూడి, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామచంద్రపురంలో శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి నవరాత్రులు అనంతరం సోమవారం అన్నదానం నిర్వహించారు. జగ్గంపేట జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ ఇంటి వద్ద స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.

నిత్యావసరాల పంపిణీ

వీఆర్ పురం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రేఖపల్లికి చెందిన ఏఎస్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు ఆధ్వర్యంలో వీఆర్ పురం బీసీ కాలనీలోని 81 కుటుంబాలకు రూ.1,200 విలువ చేసే (10 కిలోల బియ్యం, 3 కిలోల కందిపప్పు, ఇతర నిత్యావసరాలు) కిట్లను ఎంపీడీవో శశిభూషణ్, తహసీల్దారు సరస్వతి సోమవారం పంపిణీ చేశారు. గాంధీబాబు మాట్లాడుతూ బీసీ కాలనీ ప్రజలు తమ కాలనీని శుభ్రం చేసుకున్నందుకే ఈ కిట్లను అందజేశామని చెప్పారు.

కూనవరం: మండలంలోని శబరి కొత్తగూడెం గ్రామ గిరిజనులకు ఏఎస్‌డీఎస్ సంస్థ డైరెక్టర్ గాంధీబాబు నిత్యావసరాలు సమకూర్చగా కూనవరం ఎస్ఐ లతాశ్రీ అందజేశారు.

నేడు గుర్తేడులో ప్రత్యేక వైద్య శిబిరం

రంపచోడవరం: వై.రామవరం మండలం గుర్తేడులోని గిరిజన సంక్షేమ బాలుర వసతిగృహంలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం తెలిపారు.